క్లుప్తంగా

షిరిడీసాయికి పూజలు



పూజలందుకుంటున్న సాయినాథుడు

శ్రీకాకుళం కల్చరల్: బొందిలీపురంలోని దర్బార్ షిరిడీసాయి బాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సంతోష్ బ్రహ్మ, సురేష్ బ్రహ్మల ఆధ్వర్యంలో స్వామివారికి మూడు హారతులు, అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగరాజు

జి.సిగడాం: శ్రీకాకుళం–రాజాం ప్రధాన రహదారి వాండ్రంగి కూడలి వద్ద గురువారం చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ సాకేటి నాగరాజు ఏర్పాటు చేశారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బూరాడ వెంకటరమణ, సనపల త్రినాథరావు, బొద్దూరు సత్తిరాజు, గంటా అప్పారావు పాల్గొన్నారు.

లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

● ముగిసిన కన్వర్జ్ 2–కే 24



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్‌లో బుధ, గురువారాల్లో నిర్వహించిన కన్వర్జ్ 2–కే 24 ఫెస్ట్ ముగిసింది. ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీ రమణమూర్తినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచనలు పంచుకుంటూ పరిశోధనాత్మక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఫెస్ట్‌లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఫెస్ట్ కన్వీనర్లు భాస్కరరావు, పి.ఎస్.ఎస్.ఆర్.ఎం.రాజు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

శ్రీకాకుళం రూరల్: కాలుష్య నివారణకు మొక్కల పెంపకం తప్పనిసరని సంస్కార్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. మండల పరిధిలోని శాస్త్రులపేట పరిసర ప్రాంతంలో గురువారం విద్యార్థులతో మొక్కలు నాటించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అరుణ, డైరెక్టర్లు హరిప్రసాద్, మురళీధర్, శివప్రసాద్, వేణుగోపాలరావు, అన్నాజీరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ తమీమ్ అన్సారియా

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియా సిబ్బందికి సూచించారు. నగరంలోని పలు పాఠశాలలను గురువారం సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు.

పండుటాకుల్లో పెన్షన్ టెన్షన్

చంద్రబాబు అండ్ కో నిర్వాకం కారణంగా పింఛన్ల పంపిణీ వలంటీర్ల ద్వారా జరగకపోవడంతో మళ్లీ పాత రోజులు వచ్చాయి. లబ్ధిదారులు ముఖ్యంగా వృద్ధులు మండుటెండల్లో సచివాలయాల బాటపట్టారు. ఎండలు మండిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చంద్రబాబు తీరు వల్లే తమను ఇన్ని అవస్థలు వచ్చాయంటూ పలువురు శాపనార్థాలు పెట్టారు. – సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం రూరల్: పెదపాడు సచివాలయం వద్ద లబ్ధిదారుల నిరీక్షణ



శ్రీకాకుళం రూరల్: మండుటెండల్లో పింఛన్‌దారుల కష్టాలు



శ్రీకాకుళంలో విచార వదనంలో వృద్ధులు



వృద్ధులకు తప్పని పాట్లు



జి.సిగడాం: జి.సిగడాం సచివాలయం వద్ద పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారులు



ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం సచివాలయానికి ఆటోలో కుమార్తె సహకారంతో పింఛన్ కోసం వస్తున్న వృద్ధురాలు



నగరంలో మండుటెండకు తట్టుకోలేక దాహార్తి తీర్చుకుంటున్న వృద్ధురాలు

వైభవంగా రంగనాథస్వామి ఆలయ పునః ప్రతిష్ట



ఆలయ గోపురానికి అభిషేకం చేస్తున్న త్రిదండి చినజీయర్ స్వామి



తన్మయి డాన్స్ అకాడమీ రామాయణ నృత్య రూపకం

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలోని రంగనాథస్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మూల విరాట్, దేవతా మూర్తుల విగ్రహాలకు త్రిదండి చినజీయర్ స్వామి ప్రాణప్రతిష్ట చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

పనులే శాశ్వతం...

చినజీయర్‌స్వామి మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని, చేసిన పనులు శాశ్వతంగా ఉంటాయన్నారు. సుమారు రూ.11 కోట్లు ఖర్చు చేసి ఆలయాన్ని రాతితో కట్టడంతో కనీసం వేయేళ్లు శాశ్వతంగా ఉంటుందన్నారు. ఆలయం ప్రముఖ పుణ్య క్షేత్రంగా మారుతుందని, సేవా ట్రస్టు అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. తన్మయి డాన్స్ అకాడమీ నృత్య రూపకాలు ఆకట్టుకున్నాయి. ఆలయ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు, సీఏ పైడి రంగనాథం, కోశాధికారి సూర శ్యామలరావు, సెక్రటరీ పైడి రామన్న, జాయింట్ సెక్రటరీ పైడి నాగేశ్వరావు, ఆధ్యాత్మిక వేత్తలు, వేద పండితులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం



చినరావుపల్లిలో ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: సంతసీతారంపురం పంచాయతీ చినరావుపల్లిలో ఉపాధి హామీ పథకం పనులను గురువారం ప్రారంభించారు. గరిష్ట వేతనం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఉపాధి హామీ ఏపీఓ శోభాదేవి చెప్పారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు .

విద్యార్థులకు అభినందన



జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎచ్చెర్ల: మండల అకడమిక్ కమిటీ ద్వారా 9వ తరగతి నుంచి ఇంటర్మీయెట్ విద్యార్థులకు మండల స్థాయిలో నిర్వహించిన లీడర్‌సిప్, రెస్పాన్స్‌బులిటీ అంశాల్లో ప్రతిభను కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికచేశారు. ఎస్ఎంపురం గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి జి.జితేంద్ర, పొన్నాడ కేజీబీవీలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి టి.రాధిక జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఎంఈఓ పున్నయ్య, ఉపాధ్యాయులు గురువారం అభినందించారు.

కూటమికి గుణపాఠం చెప్పాలి



జి.సిగడాం: ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: కూటమి పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని సంతవురిటి, టీడీవలస గ్రామాల్లో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలం నుంచి అధిత్యక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుగా ఇవ్వాలన్నారు. మళ్లీ జగనన్న సీఎం అయితేనే సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌మోహన్ రెడ్డిని సీఎంను చేద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బుడారి లక్ష్మణరావు, టంకాల జగన్మోహిని, విక్రం కోటిబాబు, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, ఎంపీటీసీ గేదెల వరలక్ష్మి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వాండ్రంగి అరుణకుమారి, జిల్లా నాయకులు పిల్లల శివకూమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, పార్టీ మండల అధ్యక్షులు బత్తుల సన్యాసిరావు, మండల బూత్ కన్వీనర్ అబోతుల జగన్నాథం, మండల వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటసాయి, పీఏసీఎస్ చైర్మన్లు బూరాడ చిన్నారావు, ఎర్నేన ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: దోమాంలో ఫ్యాన్ గుర్తు చూపుతున్న మాజీ ఎంపీపీ పరిమళ

పేదల పక్షపాతి సీఎం జగన్

ఎచ్చెర్ల క్యాంపస్: పేదల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరలా గెలిపించాలని రణస్థలం మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ తెలిపారు. మండల కేంద్రంలోని దోమాం పంచాయతీలో గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో కిరణ్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా, జగనన్నను ముఖ్యమంత్రి గెలిపించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సనపల నారాయణరావు, ముద్దాడ శంకర్, గుండ భాగ్యలక్ష్మి, బి.నర్సింగరెడ్డి, బోర సాయిరాం, గోవింద్, బగ్గు రాజారావు, నేతింటి నీలం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



లింగాలపేటలో మానవహారంగా ఏర్పడిన మహిళలు

ఎచ్చెర్ల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటు హక్కు వజ్రాయుధమని వెలుగు ఏపీఎం రామ్మూర్తి తెలిపారు. బడివానిపేటలో వెలుగు, సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు, ఎస్‌హెచ్‌జీ సంఘాల సభ్యులతో కలిసి గురువారం ర్యాలీ నిర్వహించారు. మన ఓటు మన హక్కు అని, ప్రజా స్వామ్యంలో ఓటే బలమైన ఆయుధమన్నారు. ఓటు ఎన్రోల్‌మెంట్, ఓటు వేసే విధానం గురించి వివరించారు. వెలుగు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



సమావేశంలో పాల్గొన్న మైనారిటీ సెల్ ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్‌సీపీ విజయం లక్ష్యంగా కృషి చేయనున్నట్లు పార్టీ మైనారిటీ సెల్ ఎచ్చెర్ల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ టొంపాల పేతురు అన్నారు. చిలకపాలెంలో నియోజకవర్గ మైనారిటీ సెల్ సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. మైనారిటీల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. నాలుగు మండలాల్లోని మైనారిటీలు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఉంటామన్నారు. ప్రజా సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ కార్యదర్శులు అల్లు ఇమ్మాన్యుల్, తోలాపి సూరిబాబు, జాయింట్ సెక్రటరీలు రాకోటి చండీశ్వరరావు, బెహరా రాంబాబు, పాస్టర్ బి.ప్రకాష్ తదితరులుర పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: సంక్షేమాభివృద్ధి జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా ధర్మాన ప్రసాదరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. గురువారం పెదగనగళ్లవానిపేటలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ నవరత్న పథకాలను వర్తింపజేశామన్నారు. పొరపాటున తెలుగుదేశం పార్టీకి ఓటువేస్తే మళ్లీ కష్టాలు తప్పవన్నారు. ప్రతిపక్షాలు, ఎల్లో మీడియాను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రుప్ప దివ్య, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, గంగు నరేంద్ర కుమార్, పార్టీ నాయకులు చీకటి గురుమూర్తి, గురమ్మ, గనగళ్ల కామేష్, ముకుందరావు, అప్పారావు, తోటయ్య, పోలీసు, మైలపల్లి శ్రీనివాస్, సోమయ్య, నాగరాజు, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మశాస్తా ట్రస్టు సేవాస్ఫూర్తి



ఎస్‌డీపీ రక్తదానం చేస్తున్న దాత

శ్రీకాకుళం కల్చరల్: అత్యవసర పరిస్థితిలో రక్తాన్ని అందించేందుకు ముందువస్తున్న ధర్మశాస్తా సన్నిధానం ట్రస్టు సభ్యులు ఎంతోమంది స్ఫూర్తిగా నిలుస్తారని రెడ్‌క్రాస్ మేనేజర్ బి.సతీష్ అన్నారు. ట్రస్టు సభ్యులు పాలకొండ సురేంద్ర, జానకీ రామ్‌లు గురువారం అత్యవసర పరిస్థితులలో సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డీపీ) అందించి ఓ తల్లి ప్రాణాలు కాపాడారని చెప్పారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ట్రస్టు లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి బరాటం సంతోష్, ఉపాధ్యక్షులు పాలకొండ ప్రశాంత్, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీసు ప్రతినిధి నంది ఉమాశంకర్, లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, యు.శివతేజ, పొట్నూరు ప్రతాప్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఆయేషా బేగం, ఎ.నర్సింగరావు, గుణాకర్, సుజాత, కోమలి, సురేష్, పవన్ పాల్గొన్నారు.

ప్రచార సభలకు అనుమతులు తప్పనిసరి



నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రంగయ్య

శ్రీకాకుళం రూరల్: రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారాలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తే ముందుగా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆర్డీవో రంగయ్య సూచించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి ప్రచారాలు, సమావేశాలు ఏ పార్టీ వారు నిర్వహించినా ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిసర ప్రాంతంలో ఎటువంటి రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఉండకూడదన్నారు. ఈ నెలలో జరగనున్న నామినేషన్ ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్లు తదితర అంశాలను వివరించారు. సమావేశంలో తహశీల్దార్లు బి.వి.రాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

శ్రీకాకుళం పాతబస్టాండ్, శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం–ఆమదాలవలస రహదారి మధ్యలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బొడ్డేపల్లి గన్నయ్య(55) అనే కానిస్టేబుల్ మృతిచెందారు. ఈయన ఆమదాలవలస జీఆర్పీ స్టేషన్‌లో పనిచేస్తున్నారు. స్వగ్రామం వాకలవలస. బైక్‌పై వెళ్తూ లారీని క్రాస్ చేసే క్రమంలో ఆ బండిని ఢీకొట్టి లారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న పైడి నాగభూషణరావు

శ్రీకాకుళం అర్బన్: రానున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే శ్రీకాకుళం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైడి నాగభూషణరావు అన్నారు. శ్రీకాకుళం ఇందిరా విజ్ఞాన్‌భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను అభ్యర్థిగా ప్రకటించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, పార్టీ పెద్దలకు, శ్రీకాకుళం డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావులకి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు చింతాడ దిలీప్, డి.గోవింద మల్లిబాబు, జి.పి.నాయుడు, రమేష్ కుమార్, సీహెచ్ గోవిందరావు, సీపీఐ తిరుపతిరావు, సీపీఐ హనుమంతు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.